# నిజామాబాద్-కామారెడ్డి



సూర్య

www.suryaa.com



మంగళవారం 16 ఏప్రిల్ 2024 02 పేజీలు


## తిప్పాపూర్‌లో అక్రమంగా మొరం తవ్వకాలు

### - ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఎమ్మార్వో

**బిక్కనూర్ ఏప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని తిప్పాపూర్ గ్రామ చెరువు నుండి అక్రమంగా మొరం తవ్వకాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. గత నెల రోజులుగా ఎండల తీవ్రత పెరగడంతో చెరువులో నీరు అడుగంటడంతో పెద్ద ఎత్తున మొరం తవ్వకాలను అక్రమార్కులు చేపట్టారు. ఈ విషయంపై గ్రామస్తులు ఎమ్మార్వో శివప్రసాద్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని గ్రామానికి చెందిన వ్యక్తులు చెప్పారు. మొరం తవ్వకాలను సెలవు రోజులలో పగలు రాత్రి తేడా



లేకుండా చెరువు నుండి అక్రమంగా తరలిస్తున్నారు. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న అక్రమ మొరం తవ్వకం వలన చెరువులో పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మొరం తవ్వకాలు జరుగుతున్న రెవెన్యూ సిబ్బంది చూసి చూడనట్లు వదిలేయడంతో మండలంలో మొరం తవ్వకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా చెరువులో మొరం తవ్వకాలను విభేయించాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు. కాగా గ్రామాభివృద్ధి కమిటీ పేరుతో రోడ్డు కోసం మొరం తవ్వకాలను, ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా చేపట్టినట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు చెప్పడం కోసమెరుపు.

### 12 వైరు బెండలను దొంగిలించిన

## దొంగలను పట్టుకున్న పోలీసులు

**ఎల్లారెడ్డి 15 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డికి చెందిన బత్తిని దేవేందర్ కు చెందిన ఫ్రీ కాస్ట్ సిమెంట్ కాంపౌండ్ వాల్ షాపులో ఈనెల మూడో తారీఖున తాళాలు పగలగొట్టి దూరి అందులోని 12 ఫోర్ ఎంఎం స్టీల్ వైర్ బెండలు దొంగిలించినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో బత్తిని దేవేందర్ ఫిర్యాదు చేయడంతో సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ పోలీసులతో విచారణ మొదలుపెట్టారు సిసి ఫుటేజ్ ద్వారా దొంగల వివరాలు కనుక్కొని వారిని అరెస్టు చేసినట్లు విలేకరులకు తెలిపారు సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ మాట్లాడుతూ బాన్స్వాడ లోని తాడ్కుల్ గ్రామానికి చెందిన. అల్లం లక్ష్మణ్ తూర్పాటి చంద్రశేఖర్ చిత్తారి రమేష్ అందేసి సురేష్ దొంగతనానికి వాడిన ఆటో ను దొంగతనం చేసిన వైర్ల బెండలను స్వాధీనం చేసులోని వారిని రిమాండ్ కు తరలించామని తెలిపారు.




## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

### - కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కామారెడ్డి బ్యూరో,ఏప్రిల్ 15 సూర్య మెజర్ న్యూస్**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఈనెల 25 నుండి మే 2వరకు నిర్వహించే పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు.సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరిగానే అందరు అధికారులు పగడ్బందీగా సమన్వయంతో పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి ఐదున్నర గంటల వరకు జరుగుతాయని ఆయన అన్నారు,జిల్లాలో పదవ తరగతి సంబంధించిన 923 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ కు సంబంధించిన 1444 మంది విద్యార్థులు ఓపెన్ పరీక్షలు రాయనున్నారని ఆయన అన్నారు పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని అందులో రెండు కేంద్రాలు బాన్సువాడ ఒక కేంద్రం ఎల్లారెడ్డి మరో కేంద్రం కామారెడ్డిలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశామని వారన్నారు అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్షలకు ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని అందులో బాన్సువాడ ఒకటి ఎల్లారెడ్డిలో రెండు మిగతా నాలుగు కేంద్రాలు కామారెడ్డిలో ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు ఇంటర్మీడియట్ సైన్స్ కు



సంబంధించిన ప్రాక్టికల్స్ మే3 నుండి10వరకు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా మంచినీరు అందుబాటులో ఉంచాలన్నారు పోలీస్ బందోబస్తు తో ప్రశ్నాపత్రాలను పరీక్షా కేంద్రాలకు పంపిణీ చేయాలని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని అన్నారు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు షెడ్యూల్ ప్రకారము బస్సులు నడపాలని పరీక్షా నిర్మాణ అనంతరం సమాధాన పత్రాలను సీల్ చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను సిట్టింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయాలని ఉన్నారు విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకోవాలని మొబైల్స్ ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతి లేదని అన్నారు ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ లింగం ఇంటర్మీడియట్ మోడల్ అధికారి షేక్ సలాం డిపో మేనేజర్ ఇందిరా తపాలా పోలీసు రెవెన్యూఎలక్ట్రిసిటీవైద్య ఆరోగ్యశాఖ నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్**

మోసపూరిత, అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ప్రజా సంక్షేమ పథకాలు ఏవి అమలు చేయడం లేదని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బాన్సువాడ మున్సిపాలిటీ మరియు బాన్సువాడ రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం మీనా గార్డెన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, గత శాసనసభ ఎన్నికలో బాన్సువాడ పట్టణంలోని 28 బూతులలో బిఆర్ఎస్ పార్టీకి మెజారిటీ వచ్చిందని, డబుల్ బెడ్ రూం ఇళ్ళ కాలనీ వాసులు వెయ్యి ఓట్ల మెజారిటీ ఇచ్చారు. అదేవిధంగా బాన్సువాడ రూరల్ మండలంలో కూడా 6000 ఓట్ల మెజారిటీ వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే విదంగా మెజారిటీ ఇచ్చి ఉంటే బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ వచ్చేదని అన్నారు. కాని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చూసి ఆశపడి ప్రజలు ఓట్లు వేశారు. కానీ ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందనీ, కానీ ఇంతవరకు హామీలు అమలుచేయలేదన్నారు.రైతుబంధు ఎకరాకు రూ. 15,000,కౌలు రైతులకు ఎకరాకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్,18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు, ఎక్కడ ఇస్తున్నారని ప్రశ్నించారు. నియోజకవర్గానికి 11,000 డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరైతే అందులో 10,000 ఇళ్ళ నిర్మాణం పూర్తయింది. డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించుకున్న



లబ్ధిదారులకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో రూ. 400 కోట్ల బిల్లులు మంజూరు అయ్యాయని అన్నారు. ప్రభుత్వం మారిన తరువాత పెండింగ్ లో ఉన్న రూ. 26 కోట్ల బిల్లులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మంత్రిని కోరితే, నా మీద బాన్సువాడ లో ఓడిపోయిన కాంగ్రెస్ నాయకుడు ఆ మంత్రి దగ్గరకు వెళ్ళి బిల్లులు ఇవ్వొద్దని చెప్పాడని, ఇప్పుడు కొత్తగా ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అంటున్నారు. ముందు కూడా ఇలాగే 2004 నుండి 2009 మధ్య నియోజకవర్గంలో 24,000 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించామని కాంగ్రెస్ నాయకులు దొంగ బిల్లులు ఎత్తుకున్నారని అన్నారు. అందుకే ప్రజలందరూ కారు గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ ను బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, డిసిసిబి మాజీ అధ్యక్షులు పోచారం భాస్కర్ రెడ్డి, జిల్లా రైతు సమితి అధ్యక్షులు అంజిరెడ్డి, గిరిజన నాయకులు భద్యా నాయక్ , మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు కృష్ణారెడ్డి, దాసరి శ్రీనివాస్, పిట్ల శ్రీధర్ ,మోహన్ నాయక్ మరియు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## స్వార్థ రాజకీయాలు పెరిగిపోతున్నాయి స్వతంత్ర అభ్యర్థిగా తాను పోటీలో వుంటాను.

- సంచలన వాక్యాలు చేసిన ఆలయ పీఠాధిపతి మహాదేవ స్వామీజీ

**కామారెడ్డి ప్రతినిధి,ఏప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లాలోని గాంధారి మండలం గుడిమెట్ మహాదేవ ఆలయ పీఠాధిపతి మహదేవ్ స్వామీజీ ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్థ రాజకీయాలు పెరిగిపోతున్నాయని ప్రజలకు సేవ చేయడం మర్చిపోతున్నారని కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గుడిమెట్ మహాదేవ ఆలయ పీఠాధిపతి మహదేవ్



స్వామీజీ అన్నారు కోట్ల రూపాయలు సంపాదించుకునేందుకు రాజకీయాల్లోకి వస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు .ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్వామీజీ మాట్లాడుతూ ప్రభుత్వాలు రాజకీయ నాయకులు ప్రజలు మార్పు కోసం జహీరాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నానని ఆయన తెలిపారు ప్రస్తుత తరుణంలో స్వార్థ రాజకీయాల కోసం తప్ప ప్రజల సంక్షేమం కోసం పనిచేసే నాయకులు లేరన్నారు నాయకులు అభివృద్ధి తప్ప ప్రజల అభివృద్ధి రాజకీయ నాయకులు ఎన్నికల్లో చూపిన ఆస్తులకు తర్వాత సంపాదించే ఆస్తులపై విచారణ జరిపి నాయకులకు శిక్షించే చట్టం తేవాలని ప్రభుత్వానికి సూచించారు సొంత ఆస్తులు కూడాపెట్టు కోవడానికి రాజకీయాల్లోకి వస్తున్నారని విమర్శించారు ఆధ్యాత్మికం ద్వారా ఇప్పటికే ప్రజల్లో ఉన్నానని ఇకపై ధర్మ పాలన కోసం రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నాను ఆయన తెలిపారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం పేదవాడు ఒక్కరైనా ఎమ్మెల్యే ఎంపీ అయ్యారా అని ప్రశ్నించారు అలాంటి వారికి అవకాశం ఇచ్చారా అని నిలదీశారు జైరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో రైల్వే లైన్ లేదని విద్యా వైద్యం అందడం లేదని నిరుద్యోగం ఎక్కువ అవుతుందని అన్నారు తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్వామీజీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంతంపల్లిలో వడదెబ్బ తగిలి రైతు మృతి

**బిక్కనూర్ ఏప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్**

వడదెబ్బ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని అంతంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జాకుల నరసింహులు (55) అనే రైతు వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లి వస్తూ ఆదివారం తీవ్ర అస్వస్థకు గురయ్యారు. దీంతో కుటుంబీకులు ఆస్పత్రికి తరలించగా ఎండ దెబ్బ తగిలినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ మేరకు చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. జిల్లాలోనే అత్యధికంగా మండలంలో ఎండ తీవ్రత ఉన్నదృశ అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాలని అంతంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మధు మోహన్ రెడ్డి చెప్పారు.

## వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

**బిక్కనూర్ ఏప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని అసిస్టెంట్ క్లస్టర్ అధికారి రమేష్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వరి ధాన్యాన్ని త్వర త్వరగా కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యపు కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి వినోద్, సొసైటీ సిబ్బంది గంగారాం, స్వామి, కంప్యూటర్ ఆపరేటర్ రవి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ చైర్మన్ పై ఫైర్ అయిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**బిక్కనూర్ ఏప్రిల్ 14 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని సిద్దిరామేశ్వర ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు అందే మహేందర్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అందే మహేందర్ రెడ్డి 2009 నుండి ఆయన చేసిన బాగోతాలు తనకు తెలుసని, ఏమి పని చేతకాని వెధవ సిద్ది రామేశ్వర స్వామి



ఆలయ డబ్బులతో సొంత ఇల్లు నిర్మించుకున్నావని ఆరోపణలు చేశారు. నా గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. ఆలయ సొమ్ము తిన్నవారు ఇప్పుడు పూర్వించారని గుర్తుపెట్టుకుని, స్థాయిని మరిచి మాటలు మాట్లాడడం నీకు తగదని అన్నారు. మరోసారి తనపై ఆరోపణలు చేస్తే నీ బాగోతం బయట పెడతానని హెచ్చరించారు.

## నేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**బిక్కనూర్ ఏప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్:**

లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ హాజరుకానున్నట్లు, ఈ



కార్యక్రమం మండల కేంద్రంలోని స్థానిక ఎస్పీ గార్డెన్లో నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో వార్డుల వారీగా నూతన కమిటీలు ఏర్పాటు

**ఎల్లారెడ్డి రూరల్ 15 ఏప్రిల్ సూర్య న్యూస్**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఎల్లారెడ్డి పట్టణ పరిధిలో గల 3వార్డు,5వ వార్డ్,6వ వార్డ్,9వ వార్డ్ లలో వార్డుల వారీగా నూతన కమిటీలు ఏర్పాటు చేసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గయాజుద్దీన్,చెన్న లక్ష్మణ్,గఫర్,హాజార్, జనుముల భూమయ్య, సతీష్,మహేష్,ప్రశాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.





## లచ్చపేటలో బడిబాట అవగాహన కార్యక్రమం



**మాచారెడ్డి ఏప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్**

మాచారెడ్డి మండలంలోని లచ్చపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి బడిబాట అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం ఉపాధి హామీ కూలీలతో గ్రామస్తులతో ప్రత్యక్షంగా కలిసి వారి పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించవలసిందిగా వారిని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని, ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**బిక్కనూర్ ఏప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్:**

గౌడ కులస్తుల అభ్యున్నతి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ వివరించారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గౌడ సంఘ అధ్యక్షుడు సిద్ధ గౌడ్ మాట్లాడుతూ నిరుపేద గౌడ కులస్తుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ ప్రతినిధులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సొసైటీ చెర్మెన్ ఏగుల నర్సింలు ఆధ్వర్యం డైరెక్టర్ ల తోసమావేశం

**ఎల్లారెడ్డి 15 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి సహకార సొసైటీ కార్యాలయం లో సోమవారం. సొసైటీ చైర్మన్ నర్సింలు అధ్యక్షతన పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేసారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి మార్చి నెలలో జమ ఖర్చుల పట్టిక ను కార్యదర్శి విశ్వనాథం చే చదివి వినిపించడం జరిగిందని తెలిపారు అలాగే సొసైటీ పరిధిలో గల కొనుగోలు కేంద్రాలలో నుండి 6827.60 క్వింటాల్ ధాన్యాన్ని కొనుగోలు చేసామని కార్యదర్శి విశ్వనాథం వినిపించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు మత్తమాల ప్రశాంత్ గౌడ్ ,డైరెక్టర్లు యం.సూర్య ప్రకాష్, యం.పౌలయ్య, వై బాలరాజ్ యల్. లక్ష్మణ్ శ్రీమతి సి హెచ్. పోచమ్మ సి హెచ్ సుఖేందర్ రెడ్డి శ్రీమతి యం. సత్యవ్వ యన్ గోపికృష్ణ పి.నారాయణ యన్.నర్సింలు సిబ్బంది మల్లేష్,సాయిబాబు బంకంటి సత్యనారాయణ ప్రభాకర్ పాల్గొన్నారు.

